జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 2 | జూన్ | 2025 • పేజీలు : 4

## పాఠశాలలు, వసతిగృహాలకు నిత్యావసరాల కోసం సీల్డ్ టెండర్ల ఆహ్వానం



**భద్రాచలం, జూన్ 1,ప్రజాజ్యోతి :** జిల్లా గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని పాఠశాలలు, వసతిగృహాలకు అవసరమైన కోడిగుడ్లు, కూరగాయలు, అరటిపండ్లు, స్కిన్లెస్ చికెన్ 2025-26 విద్యాసంవత్సరానికి సరఫరా చేయడానికి ఆసక్తి కలిగిన అమ్మకందారుల నుంచి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఆసక్తి కలిగిన అమ్మకందారులు, టెండరు ఫారం ధర రూ.2వేలు డిమాండ్ డ్రాఫ్ట్ ఉపసంచాలకులు, ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ, భద్రాచలం పేరుతో ఎస్బీఐ భద్రాచలంలో చెల్లుబాటు అయ్యేలా సమర్పించి 2 నుంచి 9వ తేదీవరకు ఉపసంచాలకులు నుంచి టెండరు ఫారం పొందవచ్చన్నారు. ధరావత్ సొమ్ము కూరగాయలు రూ.50వేలు,

మిగతా 2 లో...

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి

# అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 1, ప్రజా జ్యోతి:** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల వారీగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఉదయం 9.45 గంటలకు ప్రగతి మైదానంలో అమర వీరులకు నివాళులర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభబింభించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార , చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు చేసిన, చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించబడతాయి అని తెలిపారు. అన్ని శాఖలు ఆ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు ఐదు నియోజకవర్గాలలో తెలంగాణ సాంప్రదయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో

మిగతా 2 లో...

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వారోత్సవాలకు ముస్తాబైన జిల్లా కలెక్టర్ కార్యాలయం



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 1, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పాల్వంచలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం విద్యుత్ దీపాలతో ముస్తాబయింది. నేటి నుండి తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాలు సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ప్రతిరోజు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్న దృశ్య జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పలువురుని ఆకర్షింప చేస్తుంది. కలెక్టర్ కార్యాలయం భద్రాచలం ప్రధాన రహదారిపై ఉండడంతో కార్యాలయం చూసిన వాహనదారులు పలువురు సెల్ఫోన్తో సెల్ఫీలు దిగుతూ ఆనంద ఉత్సవాలను పంచుకున్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాంటేషన్, నర్సరీ, పార్కు, వివిధ రకాల బొమ్మలతో ముస్తాబై పలువురుని ఆకట్టుకునే విధంగా ఎక్కడ లేని విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆకర్షింప చేసే విధంగా ఉంది.

## 87 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు మే నెలకు నిర్దేశించిన 3.10 లక్షల టన్నులకు గాను 87 శాతంతో 2.71 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1.57 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులను రోడ్డు మార్గం, ఆర్సిహెచ్పి ద్వారా 0.54 లక్షల టన్నుల బట్వాడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన 6.20 లక్షల టన్నుల వార్షిక బొగ్గు లక్ష్యానికి గాను 5.27 లక్షల టన్నులతో 85 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. జెకె 5 ఓసిలో అవసరం ఉన్నంతవరకు

మిగతా 2 లో...

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం కల్చరల్ , జూన్ 1 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం

మిగతా 2 లో...




## రామాలయంలో అన్యమత ప్రచారం

- స్వామివారి వస్త్రాలు అన్యమత ప్రచార కవర్లలో పంపిణీ
- ఆలయ ఈవోకు భక్తుడి ఫిర్యాదు
- కాంట్రాక్టర్ కు మెమో జారీచేసిన ఈఓ





**భద్రాచలం , జూన్ 1(ప్రజాజ్యోతి ) :**దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అన్యమత ప్రచారం జరుగుతుందని ఓ భక్తుడు ఆలయ ఈవోకు ఫిర్యాదు చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి .గుంటూరుకు చెం దిన భక్తుడు మేళ్లచెరువు జనార్ధనరావు రామాలయంలో స్వామివారి దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం ఎంతో పవిత్రంగా భావించే స్వామివారి శేషవస్త్రాల ను కొనుగోలు చేశాడు. అయితే ఆ వస్త్రాలను కౌంటర్లో ఉన్న వారు అన్యమత ప్రచా రం చేసేలా ఉన్న ఓ కవర్లో వాటిని పెట్టి భక్తుడికి అందజేశారు. అయితే ఆ భక్తుడు కవర్ పై ఉన్న 'జీసెస్ క్రిస్ట్ ఈజ్ లార్డ్ ఆఫ్ ఆల్' అని ఉండటంతో ఒక్కసారిగా ఆగ్ర హానికి గురై ఎంతో పవిత్రమైన స్వామివారి శేషవస్త్రాలను ఇలా అన్యమత ప్రచారం పేరుతో ఉన్న కవర్లలో భక్తులకు ఇచ్చి మనోభావాలు దెబ్బతీ స్తారా అంటూ మం డిపడ్డారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, ఈ రకమైన అన్యమత ప్రచారం దేవస్థానంలో జరగనీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఈవోకు ఆ భక్తుడు ఎంతో బాధతో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.రామాల యం ఈఓ రమాదేవి విక్రయ కేంద్రానికి నేరుగా వెళ్లి తనిఖీ చేసారు .సదురు కాంట్రాక్టర్ కు మ 24 గంటల్లో లిఖితపూర్వకంగా. వివరణ ఇవ్వాలని మెమో జారీచేశారు .

## గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి రమణయ్య కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, జూన్ 1(ప్రజాజ్యోతి ):** వృత్తి పట్ల ఆకుంటిత దీక్ష పట్టుదల గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికై అహర్నిశలు పాటుపడ్డ నిరాడం బరుడు మనసులో ఎటువంటి కల్మషం లేని మహోన్నత వ్యక్తి ఎల్లం రమణయ్య అని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో ఐటీడీఏ విద్యా శాఖలోని పీఎంఆర్సి కార్యాలయంలో ఏ సి ఎం ఓ గా విధులు నిర్వహించి ఉద్యోగ పదవి విరమణ చేసిన తెల్లం రమణయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి రాహుల్, ట్రై కార్ జిఎం శంకర్రావుతో కలిసి రమణయ్య దంపతులకు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ విద్యా శాఖలో పనిచేయుచున్న రమణయ్య దాదాపు 30 సంవత్సరాలుగా తనకి పరి చయమని మనసులో ఎటువంటి కల్మషం లేని నిరాడంబరుడు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, తాను ఉద్యోగానికి 19 సంవత్సరాల వయసు ఉన్నప్పుడే తనకి ఉద్యోగం రావడం జరిగిందని, మారుమూల ప్రాంతాల లో ఉన్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కు తనదైన శైలిలో విద్యాబుద్ధులు నేర్పించి వారికి విద్య పట్ల మక్కువ కలిగేలా పాటుపడ్డాడని, బడి మానివేసిన పిల్లలను కూడా వారి ఇండ్లకు వెళ్లి వారికి నచ్చజెప్పి పాఠశాలల్లో చేర్పించారని, చిన్న స్థాయి ఎస్జిటి ఉపాధ్యాయుడుగా ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టి ఉద్యోగం చేసుకుంటూనే పై చదువులు చదువుకుంటూ పీజీహెచ్ఎం వరకు వివిధ హోదాను పొంది ఐటీడీఏ పీఎంఆర్సి లో ఏ సి ఎం ఓ గా విధులు నిర్వహించి, విద్యార్థులకు విద్య పట్ల మక్కువ కలిగేలా బుక్ లెట్స్ రూపొందించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పాటుపడ్డారని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ ఐటీడీఏ పీవో గా 11 నెలలు కాలంలోనే ఏసీఎంఓ రమణయ్య ద్వారా గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం పునాది నుండే బలపడడానికి ఎన్నో రకాల సంస్కరణలు చేసి ఉద్దీపకం వర్క్ బుక్స్ నుంచి కెరీర్ గైడెన్స్ వరకు గిరిజన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలి గించడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభ్యాసం చిన్న తరగతుల నుండి బలోపేతం కావడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారి ద్వారా ఉద్దీపకం బుక్లెట్స్ రూపొందించి జిపిఎస్ పాఠశాలలకు పంపించి పిల్లల చదువు మెరు గుపడేలా కృషిచేసిన రమణయ్య ను ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడిపి ఐటిడిఏ విద్యాశాఖలో చేస్తున్న తన తోటి ఉద్యోగులకు తన యొక్క అను భవాలను సహాయ సహకారాలను తప్పనిసరిగా అందించాలని కోరుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వ ర్యాలతో ఉండాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన హెచ్ఎంలు ఉపాధ్యాయులు బంధు వులు రమణయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, వివిధ శాఖల అధికారులు, పాఠశాలలు నుండి వచ్చిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, వసతిగృహాలకు నిత్యావసరాల కోసం సీల్డ్ టెండర్ల ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి... )

**భద్రాచలం, జూన్ 1,ప్రజాజ్యోతి:** పండ్లు రూ.50వేలు, గుడ్లు రూ.50వేలు, స్కిన్లెస్ చికెన్ రూ.50వేలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండరు ఫారంతో పాటు టెండరు బాక్సులో సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీ సరఫరాదారులకు 20శాతం డిపాజిట్లో రాయితీ ఉంటుందని, 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ ఫారాలు టెండరు బాక్సులో వేయాలన్నారు. ఈనెల 10న ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండరు తెరిచి పీవో నిర్ణయం మేరకు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం

(మొదటి పేజీ తరువాయి... )



స్వామివారి నిత త్యక ల్యాణ మూర్తులను ప్రాకార మ ండ పానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

### భద్రాద్రి రామాలయానికి పోటెత్తిన భక్తులు...

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి భక్తులు పెద్దసంఖ్యలో పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి గంటల సమయం పట్టడంతో భక్తులు ఉక్కబోతతో ఇబ్బందులకు గురయ్యారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి... )

పాటు ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసు కోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### రెవెన్యూ సదస్సులు సమ ర్థవంతంగా నిర్వహించాలి

జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వ హించాలని కలెక్టర్ సంబంధిత అధి కారులను ఆదేశించారు.ప్రతీ మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా



పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తు దారులకు రిసీవ్డ్ కాఫీ అంద జేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు.

## 87 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా

(మొదటి పేజీ తరువాయి... )

బొగ్గు తీయడం జరుగుతుందన్నారు. సింగరేణి బొగ్గు రేటు అధికంగా ఉండడం వల్ల కొనుగోలు చేసేందుకు మార్కెట్ ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. బిపిఎల్, నవభారత్ కు బొగ్గు డిమాండ్ ఉందన్నారు. జెకె 5 నూతన ఓసిలో మెరుగైన బొగ్గు ఉత్పత్తి అవుతుందని, ఆ ప్రాజెక్టును సి5 శాంతారా అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. జెకె 5 నూతన ఓసి కోసం 2.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం గత నెల 28న ఈసి అనుమతి రావడం జరి గిందన్నారు. వర్షాకాలం తరువాత జెకె 5 నూతన ఓసి ఉత్పత్తి ప్రారంభమ వుతుందని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జియం అభి నందించారు. ఈ సమావేశంలో ఎస్ఓటూ జిఎం రామస్వామి, ఏజిఎం (ఐఈడి) గిరిధర్ రావు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు వేడుకలు





**టేకులపల్లి, జూన్01, ప్రజాజ్యోతి :** మండలంలోని బద్దుతండ గ్రామంలో బొడ్రాయి, శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద రాకుండా చూడాలని, అదేవిధంగా వర్షం బాగా పడాలని, పాడి పంటలు బాగా పండాలని, సుఖశాంతులతో చూడాలని శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అమర్ సింగ్ నాయక్, జవహర్లాల్ నాయక్, హార్జ్య నాయక్, నర్సింగ్ నాయక్, కిరియా నాయక్, గ్రామ యూత్ చైర్మన్ రాంబాబు నాయక్, గ్రామ యూత్ వైస్ చైర్మన్ నాని బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఆదివారం సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. (అడిషనల్ మేనేజర్ ) – కెఓసి (ఏరియా ఉత్తమ అధికారి) ఉండం బ్రహ్మం ను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సెంట్రల్ ఫంక్షన్ లో సన్మానం చేయనున్నారు. హెడ్ ఓవర్ మేన్ – జెకె5 ఓసి (ఉత్తమ ఉద్యోగి) గా షైక్ అలియాజ్గర్ ను జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జిఎం వీసం. కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందచేయనున్నారు. ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపికైన ఉద్యోగులను ఏరియా జిఎం అభినందించారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, జూన్1, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపా రు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

## బీసీ గురుకులంలో డిగ్రీ ప్రవేశాలు..



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 1, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం కేంద్రంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరిగింది. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు జూన్ 6వ తేదీ లోపు కళాశాలలో ధ్రుపత్రాలతో హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ షైక్. బురాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశలో మొత్తంగా 175 మంది అభ్యర్థులకు బిఎస్సి(ఎంపీసీఎస్,ఎంపీసీ, బి జెడ్ సి), బీకాం కంప్యూటర్స్ మరియు బిఏ గ్రూపులలో సీట్లు కేటాయించడం జరి గింది. కావున సీటు పొందిన అభ్యర్థులు టెన్త్ మేమో, ఇంటర్ మెమో, ఆదా య, కుల సర్టిఫికెట్,టిసి మరియు ఇతర ధ్రువపత్రాలతో కాలేజీలో రిపోర్ట్ చేయగలరు.మా కళాశాలలో అనుభవజ్ఞుడైన ఉపాధ్యాయులు, నాణ్య మైన విద్య,ఉచిత వసతులు, అధునాతన లాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఎడ్యు కేషన్ ఎడ్యుకేషన్ ,పిజి కోచింగ్ మరియు ఎంప్లాయిబిలిటీ స్కిల్ నేర్పించబడును.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి మా కళాశాలలో సీటు రాని విద్యార్థులు కూడా కళాశాలలో ప్రవేశం పొందుటకు స్వయంగా సంప్రదించగలరు. ఇతర వివరాలకు 8500006021, 9392540836, 9951734877, 9553131588,9059490623 నెంబర్లను సంప్రదించగలరు.

## శిథిలావస్థకు చేరిన ఎంపీడీఓ కార్యాలయం







**టేకులపల్లి,జూన్01,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ఎంపీడీఓ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందా అని భయపడుతూ ఉద్యోగులు బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం భవనం స్లాపు గత కొన్ని రోజుల నుంచి పెచ్చులూడటం ప్రారంభించింది. ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎంపీడివో నూతన కార్యాలయాన్ని మంజూరు చేయాలని ఉద్యోగస్తులు కోరుతున్నారు.

## టేకులపల్లి తహసిల్దార్ గా లంకపల్లి వీరభద్రం



**టేకులపల్లి,జూన్01, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా టేకుల పల్లి నూతన తహసిల్దారుగా లంక పల్లి వీరభద్రం నియమితుల య్యా రు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పి.ముత్తయ్య తహసిల్దారుగా పదవి విరమణ పొందారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలు విడుదల



**భద్రాచలం టౌన్, జూన్ 1,ప్రజాజ్యోతి :** మాలల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను స్థానిక ఎఎంసి కాలనీలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న , మాల మేధావులు, మాల ఉద్యోగులు మాల విద్యార్థులు యువకులు రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు ప్రతి ఒక్కరూ ఐక్యతతో మాలల ఆత్మీయ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శాంతయ్య, నాని, కార్తీక్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సూపరిండెంట్ తాట్ల వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం





**ఇల్లందు, జూన్ 1, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థలో సుమారుగా 40 ఏళ్ళు పని చేసి మే 31న పదవీ విరమణ చేసిన డిప్యూటీ సూపరిండెంట్ గ్రేడ్ ఏ తాట్ల వెంకటేశ్వర్లును ఆదివారం స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో మిత్రులు ఎండి. ఇస్మాయిల్, సల్మాన్ రాజు, రాజీవ్ రాజ్ లు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ జరిగిన కాంగ్రెస్ నాయకుడు కనగాల పేరయ్య ను వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ పాత్రికేయుడు అబ్బూరి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ తహశీల్దార్ ను సన్మానించిన సొసైటీ చైర్మన్



**టేకులపల్లి,జూన్01,ప్రజాజ్యోతి :** టేకులపల్లి తహశీల్దార్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన పి. ముత్తయ్యను ఆదివారం బేతంపూడి సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్కినేని సురేందర్ రావు తో కలిసి ఘనంగా పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. టేకులపల్లి నూతన తహశీల్దార్గా ఎల్. వీరభద్రం బదిలీపై వస్తున్నట్లు జిల్లా అధికారులు అధికారికంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యామ్, సిబ్బంది కె.వెంకటేశ్వర్లు, సీడీపీవో కె.ఎం తార, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**పాల్వంచ రూరల్, జూన్ 1, ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామంలో కొలువుదీరిన పెద్దమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు, ఆదివారం సెలవు రోజు కావడంతో ఉమ్మడి జిల్లా నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది, కొంతమంది భక్తులు ఆలయ ప్రాంగణంలో అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలను సమర్పించుకొని తమ తమ మొక్కుబడును చెల్లించుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఆలయ ఈవో రజనీకుమారి, పాలక మండల చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్త మండల సభ్యులు అన్ని సౌకర్యాలను పరివేక్షించారు.

# సహకారాధికారిగా ఖుర్షీద్ సేవలు అభినందనీయం




- **రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 1, ప్రజా జ్యోతి :** సహకార రంగంలో నిజాయితీగా అధికారిగా పనిచేసిన ఖుర్షీద్ సేవలు అభినందనీయమని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా సహకారి అధికారిగా భద్రాద్రి జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సయ్యద్ ఖుర్షీద్ అభినందన సభ నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారని, అభినందనలు తెలిపారు. సహకార రంగానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్క ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వహించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ అధ్యక్షులు అమరనేని రామారావు, టి.జి.ఎస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, ప్రస్తుత భద్రాద్రి జిల్లా సహకార అధికారి అవధానుల శ్రీనివాస్, రిటైర్డ్ డిసిఎం కే



వెంకటేశ్వర్లు, సీతారాములు, రమేష్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సహకార సిబ్బంది సొసైటీ సిబ్బంది, ఖుర్షీద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.